# సీనియర్ సిటిజన్లకు అండగా ఉంటా..

- బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి
- ముమ్మరంగా సాగుతున్న ప్రచారం..
- ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని వేడుకోలు..



ఏఎస్‌రావునగర్ డివిజన్, పద్మశాలి టౌన్‌షిప్‌లో పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, తదితరులు

ఉప్పల్, నవంబర్ 21 : సీనియర్ సిటిజన్ల హక్కుల పరిరక్షణతోపాటు, వారికి అండగా ఉంటామని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ డివిజన్‌లోని సూర్యనగర్ కమ్యూనిటీహాల్‌లో గోల్డెన్ బర్డ్స్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్లకు గౌరవం పెంచిన బీఆర్ఎస్‌పార్టీ ప్రభుత్వానికి మద్దతుగా ఉండాలన్నారు. మూడవసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరమన్నారు. సీనియర్ సిటిజన్లు బీఆర్ఎస్‌కి మద్దతుగా నిలిచి, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకల హన్మంతరెడ్డి, మేకల మధుసూదన్‌రెడ్డి, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే.. నియోజకవర్గంలో అభ్యర్థి బండారి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ.. ప్రభుత్వ పథకాలు వివరిస్తూ.. అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు.

***అభివృద్ధికే ఓటేయ్యండి ..***

చర్లపల్లి, నవంబర్ 21 : చర్లపల్లి డివిజన్‌లో సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి, ఎన్నికల సందర్భంగా రూపొందించిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ప్రచారం చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మధురానగర్, ఆఫీసర్స్ కాలనీ , తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటి పచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చర్లపల్లి డివిజన్‌లో చేపడుతున్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారానికి అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తుందని, ఉప్పల్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాటలు విని మోసపోవద్దని, రాష్ట్రంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానే మళ్లీ గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, కనకరాజుగౌడ్, పండాల శివకుమార్‌గౌడ్, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, జయకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, సారా అనిల్, శ్రీకాంత్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, సానెం రాజుగౌడ్, ధనుంజయ్యగౌడ్, రాజేశ్ వంశరాజు, చల్లా వెంకటేశ్, కొమ్ము సురేశ్, కడియాల బాబు, కొమ్ము రమేశ్, సానెం రాజుగౌడ్, నర్సింహాగౌడ్, అశోక్, మురళి, తన్వీర్, వెంకట్‌రెడ్డి, నజీర్, పుష్పలత, అలీ, బాల్‌నర్సింహా, నవనీత, సత్తెమ్మ, లలిత, సోమయ్య, ముత్యాలు, శ్రీనివాస్‌తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

***భారీ మెజార్టీతో గెలిపించాలి..***

మల్లాపూర్, నవంబర్ 21 : ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన ఓల్డ్ మల్లాపూర్, ఎన్ఎఫ్‌సీ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ.. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఎన్ఎఫ్‌సీ కాలనీ అధ్యక్షురాలు చేవూరి అరుణ, ప్రధాన కార్యదర్శి సాంబశివరావులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కార్పొరేటర్ గులాబీ కండువాలతో పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

***మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో..***

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ శ్రీనివాస్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా వారు కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి పూర్తి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎండి. లైక్, దిలీప్‌కుమార్‌దాస్, సాయి, జావిద్, కృష్ణ, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ సూర్యనగర్‌లో జరిగిన సమావేశంలో మహిళకు అభివాదం చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి



ఎన్ఎఫ్‌సీ కాలనీ అధ్యక్షురాలు అరుణకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి



కుషాయిగూడ వైష్ణవి ఎన్‌క్లేవ్‌లోని బ్యాడ్మింటన్ క్రీడాకారులతో కలిసి ఆడుతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

## పారిశ్రామిక రంగానికి ప్రోత్సాహం..

### పరిశ్రమల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ టీఎస్‌ఐపాస్ పథకం..

### బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, నవంబర్ 21 : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామికరంగాన్ని ప్రోత్సహించేందుకు సీఎం కేసీఆర్ కృషి చేశారని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని కుషాయిగూడ పారిశ్రామికవాడలోని స్వశక్తి ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రెన్యూయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంకు నియోజకవర్గం పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావనీమణిపాల్‌రెడ్డి, గొల్లూరి అంజయ్యతో కలిసి అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఆయనకు మద్దతు ప్రకటించారు. బండారి మాట్లాడుతూ.. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలతో పాటు పారిశ్రామికరంగాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ టీఎస్‌ఐపాస్ పథకం ప్రవేశపెట్టారని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా గతంలో కాంగ్రెస్ పాలనలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పరిశ్రమలు దివాలా తీశాయని, నేడు ఇరువై నాలుగు గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ పరిశ్రమలు అభివృద్ధి సాధించే దిశగా సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు కృషి చేస్తున్నారన్నారు. స్వశక్తి ఇండస్ట్రియల్ సభ్యులకు అండగా ఉంటానని, ముఖ్యంగా వారికి పక్కా భవన నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు భవన నిర్మాణానికి కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలింపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్వశక్తి ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రెన్యూయర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, చిత్రంలో రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు

## బండారికి పాస్టర్ల ఆశీర్వాదం



బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ఆశీర్వాదం అందజేస్తున్న పాస్టర్లు

ఉప్పల్, నవంబర్ 21 : చిలుకానగర్ డివిజన్, న్యూరాంనగర్‌కాలనీలో ఇమాన్యుల్‌రాజ్, నీలిమల మందిర ప్రతిష్ఠ, వార్షికోత్సవ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ హాజరైనారు. ఈ సందర్భంగా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావాలని, అభ్యర్థి విజయం సాధించాలని ప్రార్థన చేశారు. క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, జేకేబాబు, జేమ్స్ రాజు, పీటర్‌పాల్, రాజరత్నం, పరంజ్యోతి, నేతలు గొల్లూరి అంజయ్య, వీబీ నరసింహా, పల్లె నర్సింగ్‌రావు, ఏదుల కొండల్‌రెడ్డి, పిట్టల నరేశ్, మాస శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బీఆర్ఎస్ ప్రచారం..



బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలుపుతున్న మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్, శ్రీనివాస్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు



బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చర్లపల్లి డివిజన్, మధురానగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తదితరులు

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పోర్ట్స్ ప్రారంభం




క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న శ్రీనాథ్, తదితరులు

రామంతాపూర్, నవంబర్ 21 : రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పూర్వరంగారెడ్డి జిల్లా స్థాయి స్పోర్ట్స్ మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్, డైరెక్టర్ జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. అనంతరం తెలంగాణ స్టేట్ ఎస్‌బీటీఈటీ సెక్రటరి పుల్లయ్య జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోటీలు విద్యార్థుల్లో శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుతాయన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో శిక్షణ అవసరమన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ వినయ్ కుమార్ మాట్లాడుతూ.. రెండు రోజులపాటు ఈ క్రీడలు మైదానంలో జరగుతాయన్నా రు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ బీవీ రావు, స్టూడెంట్ అడ్వైజర్ సురేశ్‌నాయక్, సీనియర్ పీడీ రేణుకతోపాటు రంగారెడ్డి జిల్లా పరిధిలోని అన్ని పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.